విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, జూన్ 2025

## మానవత్వం చాటుకున్న మంత్రి బీసీ

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: మండలం భీమునిపాడు గ్రామంలో బైక్‌పై వెళుతూ ప్రమాదానికి గురైన భార్యా భర్తలను చూసి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పందించారు. బనగానపల్లె నుంచి కడప జిల్లాకు శనివారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెళ్తున్న క్రమంలో చోటు చేసుకున్న ప్రమాదం బైక్ యాక్సిడెంట్‌లో ప్రమాదానికి గురైన భార్యాభర్తలను చూసి, తక్షణమే తన కాన్వాయ్ ఆపి బాధితులను పరామర్శించిన మంత్రి ప్రమాదంలో తగిలిన దెబ్బల గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఆందోళనకు గురికావద్దంటూ ధైర్యం చెప్పిన మంత్రి ఈ ప్రమాదంలో బాధితులు స్వల్ప గాయాలకు గురికావడంతో వారికి ప్రాథమిక చికిత్స అందించేందుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వైద్య సహాయం అందించాలని అధికారులకు సూచించారు. మంత్రి ప్రమాదాన్ని చూసి తక్షణమే స్పందించి మానవత్వాన్ని చాటుకున్న మంత్రి తీరుపై సంతోషం వ్యక్తం చేసి, కృతజ్ఞతలు తెలిపిన బాధిత భార్యాభర్తలు, స్థానిక ప్రజలు.

## ఘనంగా చేగువేరా 97వ జయంతి

విశాలాంధ్ర - బేతంచర్ల: బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్న ఉదయ్, మండల కార్యదర్శి ప్రదీప్ ల ఆధ్వర్యంలో చేగువేరా 97వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ మండల కార్యదర్శి యన్న భార్గవ్ మాట్లాడుతూ 1928 జూన్ 14న అర్జెంటీనా దేశంలోని రొసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్శిటీలో మెడిసిన్ పూర్తిచేసిన అనతికాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బతుకులు మార్చడం కోసం ఏ వైద్యం చేయగలం, ఏ మెడిసిన్ ఇవ్వగలం అంటూ మదనపడుతున్న సమయంలోనే 1955 మెక్సికోలో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫైడల్‌క్యాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. ప్రపంచంలో ఎక్కడ పోరాటం జరుగుతుందో అక్కడ సమాజాన్ని మరింత ఎరుపెక్కించడం కోసం పోరాడి చనిపోవడమే అరుదైన గౌరవం అంటాడు. ఆ నేపథ్యంలోనే మార్క్స్ కోరిన అంతర్జాతీయ విప్లవ కారుడు, ధిక్కార స్వరం జాషువా అన్న విశ్వనరుడు చేగువేరా అయ్యాడు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఎల్లకృష్ణ, మధు, రమేష్, హుస్సేన్ మధు, ఖదీర్, అక్రమ్ మధు కుమార్, తాహీర్, ఉమర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ట్రై సైకిల్ విరాళం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలోని విక్కీ ఫౌండేషన్ అధ్యక్షులు విక్కీ గోపి రెడ్డి జిల్లా గడివేముల మండలం కరిమద్దల గ్రామంలో నాగ జ్యోతి స్టూడియో ఫోటోగ్రాఫర్ నాగరాజు షుగర్ వలన ప్రమాదవశాత్తు కాలికి దెబ్బ తగలడంతో గాయం వికటించి కుడికాలు కోల్పోవడం జరిగినది. ఈ విషయాన్ని తెలుసుకొని ఫోటోగ్రాఫర్ నాగరాజు విక్కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధినేత విక్కీ గోపి రెడ్డి ట్రై సైకిల్ రూ.8500 విలువచేసే ట్రై సైకిల్‌ను దివ్యాంగుడైన నాగరాజు శనివారం నంద్యాలలోని ఆత్మకూర్ బస్టాండ్ రోడ్ సన్నిధి శ్రీనివాస్ కాంప్లెక్స్ నందున్న ఫోటో స్టూడియో ఆవరణంలో ఇవ్వడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించి సహాయం చేసిన కోవెలకుంట్లలో ఉన్న విక్కీ ఫౌండేషన్ అధినేత విక్కీ గోపి రెడ్డి, మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.మురళి, సభ్యుడు హుస్సేన్ వలి, బాధితుడు ఫోటోగ్రాఫర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగులకు యోగా డెమో శిక్షణ

విశాలాంధ్ర - పాములపాడు : స్థానిక స్కూల్ నందు ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యోగా డెమో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమంలోమండల ప్రత్యేక అధికారి రాజు, తహసీల్దార్ సుభద్రమ్మ పాల్గొని మాట్లాడుతూ యోగా అనేది ప్రతి మనిషికి అవసరమని, యోగ అనేది పూర్వం కాలం నుండి వస్తున్న కార్యక్రమం యోగ ద్వారా మనిషికి ఆరోగ్యం మానసిక వికాసం శారీరక దారుఢ్యం రోగ నిరోధక శక్తి కలుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ శివ, కృష్ణ, ఉపాధి హామీ ఎపిఓ అలివేలు మంగమ్మ, ఉమా, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి

విశాలాంధ్ర - బనగానపల్లె: స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం సాయంత్రం రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎన్.శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నందవరం ఆలయ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పివి కుమార్, మాజీ కార్య నిర్వహణ అధికారి కామేశ్వరమ్మ, మాజీ మండల అధ్యక్షుడు అంబాల రామకృష్ణారెడ్డి ఆలయ పండితులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం గురించి మాజీ సీఎం మాట్లాడడం సిగ్గుచేటు : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: తల్లికి కనీస గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటుని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి నిబంధనలు పెట్టి కేవలం ఒకరికి మాత్రమే అమ్మ ఒడి పథకం వర్తింప చేయగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నప్పటికీ తల్లికి వందనం పథకాని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు పరిచారన్నారు. 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాకు రూ.8700 కోట్లు తల్లుల అకౌంట్లోకి జమ చేయడం జరిగిందన్నారు. నాటి జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే నేడు కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లికి వందనం పథకం వర్తింపజేసినట్లు తెలిపారు. ఒకటో తరగతిలో చేరే విద్యార్థులు, ఇంటర్ ఫస్టియర్‌లో చేరే విద్యార్థులకు ఈ పథకం అమలు పరుస్తామన్నారు. మంత్రి నారా లోకేష్ తల్లికి వందనం పథకంలో రూ.2 వేల నగదు తీసుకున్నట్లు ఆరోపించడం సమంజసం కాదని, చేతనైతే వైసీపీ నాయకులు నిరూపించాలన్నారు. మిట్టపల్లె సర్పంచ్ యదమకంటి తులసి రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్, బీసీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూషన్న, పట్టణ అధ్యక్షుడు కాశీంబాబు, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, నందవరం ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అంబాల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## యోగా ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ప్రతి రోజు యోగాసనాలు ఆచరించి మానసిక ఒత్తిడికి దూరం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో మాస్ డెమో యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఎంహెచ్ఓ డా.వెంకట రమణ, ఆయుష్ శాఖ సీనియర్ మెడికల్ అధికారి డా.యశోధర వివిధ యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను ఆచరించి శారీరికంగా, మానసికంగా, ఉల్లాసంగా, జీవితంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా, మున్సిపల్, మండల, గ్రామ స్థాయిలో నెల రోజుల పాటు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి విశాఖ పట్నంలో పాల్గొంటున్నారని, జిల్లా అంతటా గుర్తించిన ప్రదే శాల్లో యోగా కార్యక్రమాల నిర్వహణకు మాస్ డెమో కార్యక్రమాన్ని చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి యోగ గురువుల ద్వారా అన్ని మండల కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : లూయీ బ్రెయిలీ అంధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీవనజ్యోతి అంధుల వసతి గృహం ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి అంధుల చెస్ పోటీలు శనివారం పోలూరు రోడ్డులో ఉన్న జీవనజ్యోతి అంధుల సంక్షేమ వసతి గృహంలో ప్రారంభమయ్యాయి. ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఫర్ బ్లైండ్ అనుబంధంగా రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రెండవ రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు శని, ఆది వారాలలో నిర్వహిస్తున్నారు. జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలు లాంచనంగా ప్రారంభించారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అంధులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, క్రీడల్లో రాణించి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరారు. పోటీలలో విద్యార్థులకు షీల్డు, నగదు బహుమతులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, భోజనవసతి, క్రీడా దుస్తులు భవనాసి జ్యువెలర్స్ తరపున భవనాసి నాగ మహేష్ సౌజన్యంతో అందించారు. తదుపరి ఫిరోజ్, రామకృష్ణారెడ్డి చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి కల్నల్ ఫిలిప్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్, జీవన జ్యోతి పాఠశాల నిర్వాహకుడు వలి భాష, భవనాసి నాగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్నవంగలి గ్రామంలో శుక్రవారం అర్ధ రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని శ్రీనివాసులు (20) ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు కలరు. గత రాత్రి వెంకటేశ్వర్లు దంపతులు మిద్దెపై నిద్రిస్తుండగా కుమారుడు శ్రీనివాసులు అర్ధరాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇదిలా ఉండగా మృతుడు కొంత కాలంగా ఓ వివాహితతో మొబైల్‌లో మాట్లాడుతున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. కుటుంబీకుల పిర్యాధుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ యాప్‌లో రక్తదాతలుగా నమోదు చేసుకోవాలనీ నిర్వాహకులు కోరారు. నంద్యాల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల పట్టణంలోని కేసీ కెనాల్ కాంపౌండ్‌లో గల రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఆవరణంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు సెవెన్ హిల్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రక్తం గ్రూపులు కనుక్కున్న శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్ స్టానర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గసభ్యులు ఉస్మాన్ భాష, తెలకపల్లి చైతన్య, యాకూబ్, రెడ్ క్రాస్ టెక్నీషియన్ రమేష్, మండల రెడ్ క్రాస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, సోహెల్, రెడ్ క్రాస్ సభ్యులు షాషా, షేక్షా, రెడ్ క్రాస్ సిబ్బంది సమీ, కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానంపై అవగాహన కల్పించే కర పత్రాలను ఆవిష్కరించారు.

## వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: ప్రజల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం బనగానపల్లె టిడిపి కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. చట్ట బద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది.

## యోగా సాధన వల్ల సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - శిరివెళ్ల : ప్రతిరోజు యోగా సాధన చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని గంగవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో కార్యదర్శి చంద్ర శేఖర్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సచివాలయంలో యోగా ఆసనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్, డోన్ డిప్యూటీ రఘు రామిరెడ్డి ప్రధానోపాధ్యాయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సచివాలయ సిబ్బంది ఇతర అధికారులు గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి, నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు వివిగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యోగ శక్తి గుర్తింపునకు వచ్చిందంటే, అది నరేంద్రమోదీ తీసుకున్న నిరంతర కార్యక్రమాల వల్లనే సాధ్యమైందని అన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వ అవిశ్రాంత కృషితో, యుఎన్‌జిఏ జూన్ 21ని అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సవంగా నిర్వహించాలనే తీర్మానానికి 193 మంది వివిధ దేశాల ప్రతినిధులు కలిగిన యుఎన్‌జిఏ 177 దేశాల మద్దతుతో ఆమోదం తెలిపిందన్నారు. ఈ తీర్మాణం లో యోగ జీవితంలో అన్ని అంశాలలో సమతుల్యతను తీసుకురావడమే కాకుండా, ఆరోగ్యానికి, సంక్షేమానికి సంపూర్ణ మార్గనిర్దేశం అందిస్తుందన్నారు.

## సీఎంరిలీఫ్ ఫండ్ పేదలకు వరం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఇటిక్యాల టిడిపి నాయకులు తోట శివారెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటిక్యాల గ్రామానికి చెందిన బాధిత కుటుంబం పెరుమాళ్ళ పకీరమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన అందించారు. అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన పక్కీరమ్మ బనగానపల్లెలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు సీఎం సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం పక్కీరమ్మకు రూ.21500 సీఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేసింది. చెక్కును పకీరమ్మకు చెక్‌ను తోట పరమేశ్వర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డిలతో కలిసి శివారెడ్డి అందజేశారు.

## యోగ నిత్య జీవితంలో దినచర్య కావాలి

విశాలాంధ్ర - వెలుగోడు: ప్రతి ఒక్కరి జీవితంలో యోగా దినచర్యలో భాగం కావాలని తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపిడిఓ మధుసూదనరెడ్డి అన్నారు. యోగాంధ్ర డెమో కార్యక్రమంలో భాగంగా శనివారం వెలుగోడు మండలంలోని 5వ సచి వాలయం పరిధిలో జరిగిన యోగ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు యోగాసనాలు వేశారు. ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బ్రహ్మం నాయక్, డిప్యూటీ ఎంపీడీవో నరసింహ రెడ్డి, గ్రామ సర్పంచు జయపాల్, గ్రామ నాయకులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. వెలుగోడు పట్టణంలోని ఆపస్ భవనంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వెలుగోడు టిడిపి మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, వెలుగోడు మండలం తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపీడీవో మధుసూదనరెడ్డి, ఆపస్ నాయకులు కృష్ణార్జునరెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాల కోసం వార్షిక ప్రణాళిక

విశాలాంధ్ర - శిరివెళ్ల : పొదుపు గ్రూపులలో ఉన్నటువంటి మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించేందుకు వార్షిక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సీసీ మహేశ్వరి తెలిపారు. గతంలో రుణాలు పొంది సకాలంలో చెల్లించిన వారు, నూతన గ్రూపులుగా ఏర్పడి ఎటువంటి రుణాలు లబ్ధి పొందని వారు, ఆన్లైన్లో ఈ కేవైసీ అప్డేట్ చేసుకొని పొదుపు వివరాలను నమోదు చేస్తున్నట్లు సీసీ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పలు క్లస్టర్ ఏరియాలలో గల పొదుపు మహిళలకు వార్షిక ప్రణాళికలో భాగంగా పొదుపు వివరాలను అప్డేట్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వీవో ఏలు ఎస్‌హెచ్‌జి మహిళలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో తల్లికి వందనం సంబరాలు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని ప్రజలు ఎన్డీఏ కూటమిని ప్రశంసిస్తున్నారు. సూపర్ సిక్స్‌లలో భాగంగా మొన్న పింఛన్లు, దీపం పథకం, ఇప్పుడు తల్లికి వందనం అంటూ బిడ్డలు ఉన్న ప్రతి ఇంటికి, ప్రతి బిడ్డకి రూ.13 వేలు రూపాయలు అకౌంట్లో జమ అవుతున్నందున ప్రతి ఒక్కరూ సంతోషిస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఒకటవ వార్డులో కౌలు రైతు సంఘం అధ్యక్షులు టపాల్ అష్రఫ్ అలీ ఆధ్వర్యంలో కాలనీలోని ప్రజలు తమకు తల్లికి వందనం అందించిన స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. తమ సమస్యలను పరిష్కరించడంలో, సంక్షేమ పథకాలు అందించడంలోనూ తమ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎప్పుడు ముందుంటారని అన్నారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : ప్రతి ఒక్కరు యోగ చేయడంతో ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల జూనియర్ కళాశాలలో యోగాంధ్ర డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక శారీరక ఉల్లాసం లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. యోగాంధ్ర డెమో కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఉద్యోగస్తులు యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహలర్ నాగన్న, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో యోగాంధ్ర డే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: పట్టణంలోని మున్సి పల్ కార్యాలయంలో శని వారం యోగా ఆంధ్ర డే కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అందరూ యోగాసనాలు వేశారు. కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో కూడా యోగాంధ్ర డే కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గెలిచినా, ఓడినా సమానంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : క్రీడాకారులు క్రీడల్లో గెలిచిన ఓడిన వాటిని సమానంగా తీసుకోవాలని డి.ఎస్.పి ప్రమోద్ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం గ్రేటర్ రాయలసీమ బాల్ బ్యాట్మింటన్ పోటీలను డిఎస్పి ప్రమోద్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి డిఎస్పి బ్యాడ్మింటన్ ఆడి, వారిని ఉత్తేజపరిచారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో రాయలసీమ స్థాయిలో బాల్ బ్యాట్మింటన్ పోటీలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ విద్యా సంస్థల అధినేత ప్రజ్ఞ నరసింహారెడ్డి, ప్రముఖ న్యాయవాది సుబ్బారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ ఓబన్నతో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

## సారా, మద్యం బాటిల్స్ ధ్వంసం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధి లో పట్టుబడిన మద్యం బాటిల్లు, నాటుసారా ను శనివారం ఆత్మకూరు డిఎస్పీ రామాంజీనాయక్, సిఐ సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెలుగోడు ఎస్ఐ సురేష్ ప్రొకలైన్‌తో తొక్కించి ధ్వంసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో చక్రదర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తు దిశగా ఏపీ అడుగులు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మిడుతూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోబంగారు భవిష్యత్తు దిశగా ఏపీ అడుగులు వేస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండల పరిధిలోని తలముడిపి గ్రామంలో తల్లికి వందనం లబ్ధిదారుల కుటుంబంతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పాలన ఐదేళ్లలో రాష్ట్రం 25 సంవత్సరాల వెనక్కి పోయిందని, విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యమని, ఆ విధ్వంసాన్ని సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టడానికి కూటమి ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అమ్మ ఒడి కింద ఒక ఇంటిలో ఒక్కరికే రూ.13 వేలు ఇచ్చారని, కూటమి ప్రభుత్వం ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్న అందరికీ తల్లికి వందనం పథకం వర్తిస్తుందని వెల్లడించారు. అనంతరం ఒక ఇంటిలో తల్లికి వందనం పథకం లబ్ది పొందిన ఐదు మంది పిల్లల కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. అదే గ్రామానికి చెందిన హనిస తబస్సుమాకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 62,470 రూపాయల చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశరథ రామయ్య తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీనాథ్, టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, మండల టిడిపి నాయకులు వంగాల శివరామి రెడ్డి, గుండం సర్వోత్తమ రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ పురుషోత్తం రెడ్డి, రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి, షహబాజ్, గౌడు, ఇద్రుస్, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

# చేగువేరా పోరాటాల స్ఫూర్తి : ఎన్.లెనిన్

**విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ :** క్యూబా విముక్తి పోరాట యోధుడు ప్రపంచ కమ్యూనిస్టు చేగువేరా ఫ్యాషన్‌కి కాదు పోరాటాల స్ఫూర్తి ప్రధాతని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ లెనిన్ బాబు అన్నారు. చేగువేరా 97 జయంతి సందర్భంగా స్థానిక జెండా రాజేశ్వరరావు భవన్ నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. లెనిన్ బాబు మాట్లాడుతూ చేగువేరా జూన్ 14 1928 అర్జంటే నా దేశంలో జన్మించి వైద్య విద్య అభ్యసించడంతోపాటు సామాజిక అంశాలపై స్పందించే గుణం ఫెడల్ క్యాస్ట్రో నాయకత్వంలో క్యూబాలో తిరుగుబాటు జరుగుతున్న నేపథ్యంలో ఫెడల్ క్యాస్ట్రోకు సహచరుడుగా చేరి అక్కడ ప్రభుత్వాన్ని ప్రజల సహకారంతో సాయిధ తిరుగుబాటు చేసి అధికారంలోకి వచ్చారు. కేంద్ర బాద్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన చేగువేరా అన్ని సంస్థలను జాతీయకరణ చేసి, అభివృద్ధి మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. అమెరికా సామ్రాజ్యానికి సిమ్మసనం చేగువేరా ఫ్యాషన్ కాదు పోరాటాల స్ఫూర్తి, ఉత్తేజం ఆయన ఉద్యమ స్ఫూర్తి తీసుకొని యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ చేగువేరా బౌతికంగా హత్య గావించిన నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రజల హృదయాల్లో నిలిచారంటే ఆయన పోరాట స్ఫూర్తి గణనీయమైనదని, వీరులకు మరణం లేదని, చేగువేరా ఆశయ సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకురాలు పందు లక్ష్మి ఝాన్సీ సురేష్ పురుషోత్తం శివాని తదితరులు పాల్గొన్నారు.

# సీఎం గారు 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ..

**విశాలాంధ్ర ఎమ్మిగనూరు:** సీఎం గారు 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ, నిరుద్యోగ భృతి ఎప్పుడు అమలు చేస్తారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం నాడు ఎమ్మిగనూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో కె.శ్రీనివాసుల సహాయ కార్యదర్శి రాజీవ్ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే సంపద సృష్టించి రాష్ట్రంలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అలాకానిపక్షంలో రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడమే కాకుండా ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువకులు, నిరుద్యోగులు ఆందోళన చెందొద్దు, వచ్చేది మన ప్రభుత్వమే, ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు కల్పించడం కోసం, నిరుద్యోగ భృతికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని, బహిరంగ సభలలో ప్రచారం చేసి తీరా అధికారం చేపట్టి ఒక సంవత్సరం అయినా తర్వాత సుపరిపాల అందించామని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో 2014 ఎన్నికల ముందు ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని, అలా కాని పక్షంలో నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేస్తే 2019లో ఎన్నికలలో ఏం జరిగిందో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 15 నుండి జూలై 15 వరకు నిరుద్యోగుల నుండి సంతకాలు సేకరణ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు నిరుద్యోగులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం మెడలు మంచి ఉద్యోగ ఉపాధి సాధించడానికి జరిగే ఏఐవైఎఫ్ పోరాటంలో యువకులు, నిరుద్యోగులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, జిల్లా సమితి సభ్యులు రాజు ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్ ఏఐవైఎఫ్ నాయకులు ఇస్మాయిల్, వీరేష్, కృష్ణ పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పటానికి పాలాభిషేకం

**విశాలాంధ్ర – నందవరం:** విద్యార్థుల తల్లుల ఖాతాలోకి తల్లికి వందనం నగదు జమ కావడంతో టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పుష్పవతిలతో కలసి విద్యార్థులు తల్లుల సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శనివారం వారు విలేకరుల మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా తల్లులకు రూ.15వేలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా రూ.13వేలు తల్లుల అకౌంట్లో, రూ.2 వేలు పాఠశాల మెయింటినెన్స్ కు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంతమంది పిల్లలు వున్న అంతమందికి డబ్బులు వేస్తానని హామీ ఇచ్చి, నేడు ఒక్కో విద్యార్థికి రూ.13వేలు చొప్పున ఎంతమంది ఉంటే అంతమందికి నగదు ఇవ్వడం జారిందన్నారు. టిడిపి నాయకులు వడ్డే గోపాల్, రెహ్మాన్, రఫీ, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం కోసం సన్నాహక ప్రదర్శన

**విశాలాంధ్ర – కర్నూలు సిటీ :** ప్రతి రోజూ యోగ ఆసనాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక సంస్థ మేనేజర్ ఎస్.చిన్నరాముడు అన్నారు. శనివారం ఆయన బుధవారపేటలోని 30వ సచివాలయ పరిధిలో యోగా దినోత్సవం కోసం సన్నాహక సాముహిక ప్రదర్శనలో పాల్గొని, యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ, సమాజంలో యోగాను విస్తృతంగా తీసుకెళ్తున్నామన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శనివారం నగరంలో అన్ని సచివాలయాల పరిధిల్లో సన్నాహక సాముహిక ప్రదర్శనలు చేపట్టామని, వేలాది మంది ప్రజలు ఇందులో పాల్గొన్నారన్నారు. ఈ నెల 17న ఔట్‌డోర్ స్టేడియంలో 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గడిచిన మూడు వారాలుగా విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు ఉత్సాహంగా ఆసనాల్లో పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. మేనేజర్‌తో పాటు ఆర్ఐ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్‌కు రెడ్ క్రాస్ ప్రశంషా పత్రం

**విశాలాంధ్ర- కర్నూలు సిటీ:** లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్‌కు రెడ్ క్రాస్ ప్రశంషా పత్రం దక్కింది. రక్తదానం, అవయవ దానంపై అవగాహన, రక్తదాన శిబి రాలు, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ తదితర సామాజిక సేవా కార్య క్రమాలకు గుర్తింపుగా ఈ గౌరవం దక్కినట్లు ఆయన అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ఆవర ణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రశంషా పత్రాన్ని అందుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేజీ గోవింద్ రెడ్డి, డాక్టర్ మహేంద్ర, కె.వి.సుబ్బారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్సుకు కొత్త వేతనాలు ఇప్పించండి

**విశాలాంధ్ర – కర్నూలు :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఒప్పంద పద్ధతిన పని చేస్తున్న సెక్యూరిటీ గార్డ్సుకు కొత్తగా కాంట్రాక్ట్ చేజిక్కించుకున్న ఈగల్ హంటర్ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ నుండి అగ్రిమెంట్లో పొందుపరచిన విధంగా కొత్త వేతనాలు అమలు చేయాలని ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నేడు కర్నూలు హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుకి ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, ఏఐటియుసి నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు, ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సెక్యూరిటీగార్డ్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజు, ప్రణీత్, పరమేష్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్.మునెప్ప పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. వారాంతపు సెలవులు, ఆర్జిత సెలవులు, జాతీయ పండుగ సెలవులు, మహిళలకు మేటర్నిటీ సెలవులు అమలు చేయాలన్నారు.

## చేతిపంపుకు మరమ్మత్తులు

**విశాలాంధ్ర – పెద్దకడబూరు:** మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో చెడిపోయిన చేతిపంపుకు శనివారం మెకానిక్ పౌలయ్య మరమ్మత్తులు చేపట్టారు. చేతి పంపు చెడిపోవడంతో కాలనీ వాసులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీవాసుల తాగునీటి సమస్య పరిష్కరించేందుకు మెకానిక్ పౌలయ్య చేతి పంపులోని పైపులు తీసి కొత్త పరికరాలను వేసి మరమ్మతులు చేశారు. చేతి పంపుల ద్వారా నీళ్లు రావడంతో చుట్టూ పక్కల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆలూరు శాఖ మహాసభలు విజయవంతం

**విశాలాంధ్ర –ఆలూరు :** సీపీఐ ఆలూరు మండల కేంద్రంలోని సిద్దేశ్వర కాలనీలో పార్టీ కార్యాలయంలో శాఖ మహాసభలు విజయవంతంగా జరిగాయి. ఈ సమావేశనికి రామాంజనేయులు అధ్యక్ష వహించారు. మహాసభకు ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ పాల్గొని మాట్లాడుతూ భారత గడ్డపై వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత కమ్యూనిస్టు పార్టీ ఇదే అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి అనేక నిర్బంధాలను ఎదిరించి దేశ స్వాతంత్ర పోరాటంలో అనేకమంది ప్రాణాలర్పించిన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ అన్నారు. రాష్ట్రంలో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయక కాలయాపన చేస్తూ ఉన్నదని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న, సిద్దేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి సిద్ధలింగ, ఎస్ఎస్ బాషా, రాముడు, వలి, లక్ష్మి, తులసమ్మ, హనుమక్క తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**విశాలాంధ్ర – ఎమ్మిగనూరు:** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గాదేవి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాన దినోత్సవం ను నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రి లో దాదాపు 20 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గాదేవి అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు చిరంజీవి, శ్రీచరణ్, మల్లికార్జున, వెంకటేశ్వర్లుతో పాటు ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్లు యు దొరబాబు, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం : మంత్రి

**విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు:** రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లాకు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విధ్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉచ్చతర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి తాను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ నాకు పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని, రాజకీయాల్లో బాగానే రాణిస్తున్నారని తెలిపారు. ఈ కళాశాలలో మంచి అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రూసా నిధులతో అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కాలేజీలో వాకింగ్ ట్రాక్‌కు చర్యలు తీసుకుంటామని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీమతి ఆగ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్. గజని, కార్పొరేటర్ పరమేష్ పాల్గొన్నారు.

## ఒలింపిక్ రన్ లోగోను ఆవిష్కరించిన కేఈ ప్రభాకర్

**విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ :** ప్రపంచ ఒలంపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23న సోమవారం కర్నూలు నగరంలో ఒలంపిక్ డే రన్ నిర్వహి స్తున్నట్లు ఒలంపిక్ సంఘం చైర్మన్ కేఈ ప్రభాకర్ నిర్ణయించారు. ఈ సందర్భంగా నగరంలోని కేఈ ప్లాజా లో ఏర్పాటు చేసిన ఒలంపిక్ రన్ లోగోను శనివారం ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో క్రీడా స్ఫూర్తిని చాటేందుకు కర్నూలులో ఒలంపిక్ పరుగును నిర్వహిస్తున్నా మన్నారు. నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడలను ప్రోత్సహించే ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. ఈ పరుగు నగరంలోని నాలుగు ప్రాంతాల నుండి స్టేడియం వన్ టౌన్ పోలీస్ స్టేషన్, సిల్వర్ జూబ్లీ కాలేజ్, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల నుండి ర్యాలీ, రాజ్ విహార్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి మౌర్యా ఇన్ మీదుగా స్టేడియంకు చేరుకుంటారు. జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు కేఈ జగదీష్ కుమార్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, జిల్లా ఒలింపిక్ సీఈవో వి.విజయ్ కుమార్ ఒలింపిక్ ఉపాధ్యక్షులు షరీఫ్ అహ్మద్, క్రీడా సంఘాల ప్రతినిధులు రుద్రారెడ్డి, అవినాష్ శెట్టి, త్రైక్వాండో సతీష్ కుమార్, కబడ్డీ సుభకర్‌లు, ఆక్వాటిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి శివరాజ్ పాల్గొని ఒలింపిక్ లోగోను ఆవిష్కరించారు.

## ఇచ్చిన మాట మేరకు తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం జమ

**విశాలాంధ్ర – పెద్దకడబూరు :** ఎన్నికల ఇచ్చిన మాట ప్రకారం బడికి వెళ్లే ప్రతి పిల్లవాడికి తల్లికి వందనం జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. శనివారం పెద్దకడబూరు, కల్లుకుంట గ్రామాలలో తల్లికి వందనం డబ్బులు తల్లుల ఖాతాల్లో జమవడంతో తల్లులు తమ పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్షులు మల్లికార్జున, నాయకులు మీసేవ ఆంజనేయ, బొగ్గుల తిక్కన్న, బొగ్గుల నర సన్న, తలారి అంజి, ఎంజీ నరసన్న, కల్లుకుంట తాయన్న, లక్ష్మన్న, భీమరాయుడు, నాగేంద్ర, డీలర్లు ఆశీర్వాదము, ఆదాము, ఇమ్మానియేలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

**విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు:** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. శనివారం రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో వైద ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఈ నెల14న ప్రపంచ రక్త దాత దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. రక్తదానం చేసిన వ్యక్తులను, ఈ నెల 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సన్మానం చేసు కుంటా మన్నారు. రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం థీమ్ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుందని, తమకు తెలియని వ్యక్తుల కోసం తమ రక్తాన్ని దానం చేసే నిస్వార్థ వ్యక్తులకు గుర్తింపుగా, ఈ సంవత్సరం రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం అనే థీమ్‌తో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.శాంతికళ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.కేజీ గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కర్నూలు డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, కమిటీ మెంబర్లు, అరుణ, మధుసూదన, ప్రభాకర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**విశాలాంధ్ర – నందవరం:** ప్రతి ఒక్కరూ జీవితంలో రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని టిడిపి సీనియర్ నాయకులు గురురాజ దేశాయ్ అన్నారు. శనివారం నందవరంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛందంగా మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో, దేశాయ్ అసోసియేషన్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లెల ఆల్ప్రెండ్ రాజు, టిడిపి నాయకులు నారాయణ రెడ్డి, కాసింవలి హాజరైయ్యారు. వారు మట్లాడుతూ ఇలాంటి సేవాకార్యక్రమాలు చెయ్యడం టిడిపికి ప్రజల్లో మంచిగౌరవాన్ని తీసుకొస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేస్తే, ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టవచ్చని, అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండటం ముఖ్యమని, ప్రాణాలను రక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. టిడిపి నాయకులు రామకృష్ణ రెడ్డి, సత్య రెడ్డి, ఐటీడీపి నాయకులు వీరేష్, మాచాపురం నాయకులు మాబహుస్సేన్, వంకగడ్డ అబ్దుల్, సుబాన్, గని, మిన్నల్లా, కాశీం, వజీద్, సందీప్, షబ్బీర్, ఇబ్రంపురం గాలెప్ప, బండారి ప్రకాష్, కె.శివ, పోతప్ప, అజయ్, దనీల్, పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు తనిఖీ

**విశాలాంధ్ర – పెద్దకడబూరు :** మండల కేంద్రంలోని తుంగభద్ర, లక్కీ మద్యం దుకాణాలను శనివారం కోసిగి ఎక్సైజ్ శాఖ సీఐ భార్గవ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లోని మద్యం బ్రాండ్లను, స్టాకును, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల వద్ద ఉన్న సీసీ కెమెరాలను విజయవాడలోని ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే మద్యం విక్రయాలు జరగాలని సూచించారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**విశాలాంధ్ర – సి.బెళగల్:** ప్రతిరోజు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మండల స్పెషల్ ఆఫీసర్ రమణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు భార్గవ్ రాయల్ పాఠశాలలో యోగేంద్ర కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, శిక్షకులతో యోగాసనాలు వేయించి అనంతరం అధికారులు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోజుకి కనీసం 45 నిమిషాల పాటు యోగా చేయటం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక, శారీరక ఉల్లాసం ఉంటుందన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ రమణారెడ్డితో పాటు ఎంపీడీవో రాణెమ్మ, తహసీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తముడు, సూపరింటెంట్ శ్రీనివాసులు తదితర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర – ఆలూరు:** పెండింగ్లో ఉన్న జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు 18 నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఆయన మాట్లాడుతూ 15 ఫైనన్స్ నిధులు కూటిమి ప్రభుత్వం ఏం చేసిందని సమాధానం చెప్పాలని ప్రశ్నించాడు. ఈ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్ నిధులు కాలరాస్తుందని మండిపడ్డాడు. ఏ గ్రామంలో చూసినా తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున, చిన్నహొతూరు హరి, మారయ్య, వీరేష్, తుమ్మల బీడు సర్పంచ్ మల్లికార్జున, వైసీపీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**విశాలాంధ్ర – గూడూరు:** యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వీఆర్వో జయ రాముడు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చనుగొండ్ల గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వీఆర్వో జయరాముడు గ్రామ ప్రజలకు యోగపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో మాట్లాడుతూ ఆధునిక జీవనశైలితో ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతి యువకులు పాల్గొని యోగ చేపట్టారు.

## పెద్ద మర్రివీడుగా మీదుగా కర్నూలుకు బస్సు సర్వీసు నడపాలి

**విశాలాంధ్ర – ఎమ్మిగనూరు:** ఎమ్మిగనూరు వయా పెద్దమర్రివీడుగా మీదుగా కర్నూలుకు బస్సు నడపాలని పెద్దమరివీడు గ్రామస్థులు కోరారు. శనివారం ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయం నందు ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కె.మల్లయ్య తమ స్వగ్రామం పెద్దమరివీడు గ్రామస్థులతో కలసి ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మద్దిలేటిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు.

# కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**విశాలాంధ్ర- కర్నూలు సిటీ:** జీతాలు పెంచడం, ఉద్యోగ భద్రత కల్పించడం, ప్రమాదకర పరిస్థితులలో పనిచేస్తున్న వారికి ప్రత్యేక భత్యం ఇవ్వడం, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం, పదవీ విరమణ తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పించడం, మరియు కార్మికులకు చట్టబద్ధమైన సెలవులు అమలు చేయడం వంటివి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లని, వాటిని తాత్సరం చేయకుండా ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా కేడిసిసి మాజీ అధ్యక్షురాలు ఎస్వీ విజయ మనోహరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక నగరపాలక కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల దీక్ష శిబిరాన్ని ఆమె సందర్శించి సంగిభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులు, ముఖ్యంగా నీటి సరఫరా, వీధి దీపాలు, టౌన్ ప్లానింగ్, వెటర్నరీ, మెకానిక్, మొక్కల పెంపకం వంటి విభాగాలలో పనిచేసేవారు ప్రమాదకర పరిస్థితులలో పని చేస్తున్నారని, వారికి కూడా పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇతర సిబ్బందికి లభించే విధంగా 69 రోజుల సెలవును మంజూరు చేయాలని, ఉద్యోగంలో మరణించిన వారి కుటుంబాలకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు వైసీపీ అండగా నిలుస్తుందని, సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. 43వ కార్పొరేటర్ మునియమ్మ, మల్లి, బాబు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ అవార్డ్ అందుకున్న కాంకర్ కళాశాల విద్యార్థి

**విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ :** ఇంటర్ 2025 ప్రతిభ అవార్డ్‌కు కాంకర్ కళాశాల విద్యార్థి వంశి ఎన్నిక అయ్యాడని కాంకర్ కళాశాలల చైర్మన్ కొంకతి వేణుగోపాల్ తెలిపారు. కర్నూలు నందు కోడుమూరు రోడ్ పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ నందు ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ అవార్డ్‌లు ప్రదానం చేయటం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య హాజరయ్యారు. ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డ్స్ ప్రదానం చేయటం జరిగింది. ప్రత్యేకంగా అభినందించిన డీఐఈవో సురేష్ బాబు అవార్డు అందుకున్న సందర్భంగా కాంకర్ కళాశాలలో విద్యార్థి వంశీని, తన తల్లిని ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల చైర్మన్ కొంకతి వేణు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు అవార్డ్స్ ప్రదానం చేయటం చాలా మంచి ఆలోచన అని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. జనరల్‌తో పాటు ఇంటర్ ఒకేషనల్‌కు ప్రాధాన్యత ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా అవార్డ్ అందుకున్న విద్యార్థి వంశీని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

# చేగువేరా పోరాటాల స్ఫూర్తి : ఎన్.లెనిన్

**విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ :** క్యూబా విముక్తి పోరాట యోధుడు ప్రపంచ కమ్యూనిస్టు చేగువేరా ఫ్యాషన్‌కి కాదు పోరాటాల స్ఫూర్తి ప్రధాతని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ లెనిన్ బాబు అన్నారు. చేగువేరా 97 జయంతి సందర్భంగా స్థానిక జెండా రాజేశ్వరరావు భవన్ నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. లెనిన్ బాబు మాట్లాడుతూ చేగువేరా జూన్ 14 1928 అర్జంటే నా దేశంలో జన్మించి వైద్య విద్య అభ్యసిం చడంతోపాటు సామాజిక అంశాలపై స్పందించే గుణం ఫెడల్ క్యాస్ట్రో నాయకత్వంలో క్యూబాలో తిరుగు బాటు జరుగుతున్న నేపథ్యంలో ఫెడల్ క్యాస్ట్రోకు సహ చరుడుగా చేరి అక్కడ ప్రభుత్వాన్ని ప్రజల సహకారంతో సాయిధ తిరుగుబాటు చేసి అధికారంలోకి వచ్చారు. కేంద్ర బాద్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన చేగువేరా అన్ని సంస్థ లను జాతీయకరణ చేసి, అభివృద్ధి మార్గంలో నడిపిం చడంలో కీలక పాత్ర పోషించారు. అమెరికా సామ్రాజ్యానికి సిమ్మసనం చేగువేరా ఫ్యాషన్ కాదు పోరాటాల స్ఫూర్తి, ఉత్తేజం ఆయన ఉద్యమ స్ఫూర్తి తీసుకొని యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ చేగువేరా భౌతికంగా హత్య గావించిన నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రజల హృదయాల్లో నిలిచారంటే ఆయన పోరాట స్ఫూర్తి గణనీయమైనదని, వీరులకు మరణం లేదని, చేగువేరా ఆశయ సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకురాలు పందు లక్ష్మి ఝాన్సీ సురేష్ పురుషోత్తం శివాని తదితరులు పాల్గొన్నారు.

# సీఎం గారు 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ..

**విశాలాంధ్ర ఎమ్మిగనూరు:** సీఎం గారు 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ, నిరుద్యోగ భృతి ఎప్పుడు అమలు చేస్తారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం నాడు ఎమ్మిగనూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో కె.శ్రీనివాసుల సహాయ కార్య దర్శి రాజీవ్ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే సంపద సృష్టించి రాష్ట్రంలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అలాకానిపక్షంలో రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడమే కాకుండా ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువకులు, నిరుద్యోగులు ఆందోళన చెందొద్దు, వచ్చేది మన ప్రభుత్వమే, ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు కల్పించడం కోసం, నిరుద్యోగ భృతికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని, బహిరంగ సభలలో ప్రచారం చేసి తీరా అధికారం చేపట్టి ఒక సంవత్సరం అయినా తర్వాత సుపరిపాల అందించామని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో 2014 ఎన్నికల ముందు ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని, అలా కాని పక్షంలో నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేస్తే 2019లో ఎన్నికలలో ఏం జరిగిందో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 15 నుండి జూలై 15 వరకు నిరుద్యోగుల నుండి సంతకాలు సేకరణ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు నిరుద్యోగులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం మెడలు మంచి ఉద్యోగ ఉపాధి సాధించడానికి జరిగే ఏఐవైఎఫ్ పోరాటంలో యువకులు, నిరుద్యోగులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, జిల్లా సమితి సభ్యులు రాజు ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్ ఏఐవైఎఫ్ నాయకులు ఇస్మాయిల్, వీరేష్, కృష్ణ పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ప్రభంజనం సృష్టించిన నారాయణ

**విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్:** జాతీయ స్థాయి ర్యాంకులలో కర్నూలు నారాయణ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం ప్రశంసించింది. కర్నూలు నారాయణ కళాశాల నుండి ఆర్.గోవర్ధన్ చౌదరి 621 మార్కులతో ఆల్ ఇండియా ఒపెన్ క్యాటగిరి ర్యాంకు ఏఐఆర్ 431, క్యాటగిరి నందు క్యాట్ 281వ ర్యాంకు సాధించాడు. అంతేకాకుండా డి.హేమ సాగరిక ఏఐఆర్ 1721, క్యాట్ 44, క్యాట్-1505, ఏఐఆర్-2814, ఏఐఆర్-4169, క్యాట్-27, ఏఐఆర్-4970, క్యాట్ 2453, ఏఐఆర్-5369, క్యాట్-126, ఏఐఆర్-8421, క్యాట్-3468, ఏఐఆర్-11587, క్యాట్-4926, ఏఐఆర్-14962, క్యాట్ - 335, 5 ఏఐఆర్-15548, క్యాట్-353, 2.6 ఏఐఆర్-18657, క్యాట్-419, ఏఐఆర్-18874, క్యాట్-7818, ఏఐఆర్-19841, క్యాట్ 8182, ఏఐఆర్-20007, క్యాట్-8247 సాధించారు. కళాశాల డిజిఎం టి.గోవర్ధన్ రెడ్డి, డీన్ ఆంజనేయ రెడ్డి పాల్గొన్నారు.

## ఈత కొలను విద్యార్థులను అభినందన

**విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్:** అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం, జిల్లా ఆక్వాటిక్ అసోసియేషన్ సమీయుక్తంగా 9 నుండి 17 ఏళ్ల బాల బాలికలకు, 17 ఏళ్లు పైబడిన బాలురకు జిల్లా క్రీడా సాధికార సంస్థ వారి ఈత కోలనులో శనివారం ఈత పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, కర్నూలు జిల్లా అక్విటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ యాదవ్, అసోసియేషన్ వారు ప్రారంభించారు. గెలుపొందిన విజేతలకు ఉపాధ్యక్షులు రమేష్ పోషధికారి వి.దస్తగిరి జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ శివరాజ్, శివరాం, ప్రసాద్, శివరాం, పుల్లయ్య వారిని అభినందించారు. విజేత పథకాలు ప్రశ్నిస్తా పత్రాలు ఈ నెల 23న అవుట్ డోర్ స్టేడియంలో అందజేస్తామన్నారు. ఈ పోటీల్లో నిర్వహించడానికి కోచ్ నటరాజ్ రావు అభినందించారు.

# తాళాలు పగలగొట్టి, దొంగతనం చేసిన కేసులో నిందితులు అరెస్టు

**విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల :** నంద్యాల, విజయనగరం, ప్రకాశం జిల్లాల్లో ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాల కేసులలో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు నంద్యాల జిల్లా అదనపు ఎస్పి యుగంధర్ బాబు తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంది కొట్కూరు ఇన్‌స్పెక్టర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, సిబ్బంది నందికొట్కూరు టౌన్ బాలజీ నగర్లో ఇంటికి వేసిన తాళాలు పగలకొట్టి, ఇంటిలోని ప్రవేశించి ఇంట్లో ఉన్న బీరువాలను పగలగొట్టి దొంగతనం చేసిన మిర్యాలగూడకు చెందిన వేముల శివ శంకర్, నల్గొండ జిల్లాకు చెందిన గుత్తికొండ పవన కుమార్‌ను నందికొట్కూరు సమీపంలో సుంకులమ్మ గుడి దగ్గర అదుపులోకి తీసుకొని ఇద్దరి వద్ద నుండి నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు కేసులు, నందికొట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు కేసులు, నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కేసు, వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, విజయనగరం జిల్లా భోగాపురం పోలీస్ స్టేషన్‌లోని ఒక కేసుకు సంబంధించి సుమారు 394 గ్రాముల బంగారు, 326 గ్రాముల వెండి ఆభరణములను ఒక లాప్ టాప్‌ను సీజ్ చెయ్యడమైనది. స్వాదినం చేసుకున్న బంగారు, వెండి, లాప్ టాప్‌ల విలువ సుమారు రూ.39 లక్షలు ఉంటాయని ఎఎస్పీ తెలిపారు. గతంలో ఈ ఇద్దరు ముద్దాయిలు గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు, విశాకపట్నం, ఈస్ట్ గోదావరి, రాజమండ్రి, అనంతపూర్, అన్నమయ్య ప్రకాశం, నంద్యాల జిల్లాలోని వివిద పోలీస్ స్టేషన్‌ల పరిదిలలో జరిగిన ఇంటి దొంగతనము కేసులలో పాల్గొన్నారు. ఈ ముద్దాయిలు గతంలో చేసిన దొంగతములలో నెల్లూరు, కడప, గుంటూర్ జైళ్లకు పోయి వచ్చినారనీ, మొదటి వ్యక్తి వేముల శివశంకర్‌పై సుమారు 21 దొంగతనాలు కేసులు, రెండవ వ్యక్తి గుత్తి కొండ పవన్ కుమార్‌పై సుమారు 36 దొంగతనులు కేసులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎఎస్పీ యగంధర్ బాబు నిందితుని అరెస్ట్‌లో కీలక పాత్ర పోషించిన పోలీస్ ఆఫీసర్స్‌ను, వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించారు.

## సీఎం చంద్రబాబు పటానికి పాలాభిషేకం

**విశాలాంధ్ర – నందవరం:** విద్యార్థుల తల్లుల ఖాతాలోకి తల్లికి వందనం నగదు జమ కావడంతో టిడిపి మాజీ జిల్లా ఉపా ధ్యక్షులు నాగరాజు గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పుష్పవతిలతో కలసి విద్యార్థులు తల్లుల సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శనివారం వారు విలేకరుల మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా తల్లులకు రూ.15వేలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా రూ.13వేలు తల్లుల అకౌంట్లో, రూ.2 వేలు పాఠశాల మెయింటినెన్స్ కు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంతమంది పిల్లలు వున్న అంతమందికి డబ్బులు వేస్తానని హామీ ఇచ్చి, నేడు ఒక్కో విద్యార్థికి రూ.13వేలు చొప్పున ఎంతమంది ఉంటే అంతమందికి నగదు ఇవ్వడం జారిందన్నారు. టిడిపి నాయకులు వడ్డే గోపాల్, రెహ్మాన్, రఫీ, నాగప్ప పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం కోసం సన్నాహక ప్రదర్శన

**విశాలాంధ్ర – కర్నూలు సిటీ :** ప్రతి రోజూ యోగ ఆసనాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్.చిన్నరాముడు అన్నారు. శనివారం ఆయన బుధవారపేటలోని 30వ సచివాలయ పరిధిలో యోగా దినోత్సవం కోసం సన్నాహక సాముహిక ప్రదర్శనలో పాల్గొని, యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ, సమాజంలో యోగాను విస్తృతంగా తీసుకెళ్తున్నామన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శనివారం నగరంలో అన్ని సచివాలయాల పరిధిల్లో సన్నాహక సాముహిక ప్రదర్శనలు చేపట్టామని, వేలాది మంది ప్రజలు ఇందులో పాల్గొన్నారన్నారు. ఈ నెల 17న ఔట్‌డోర్ స్టేడియంలో 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గడిచిన మూడు వారాలుగా విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు ఉత్సాహంగా ఆసనాల్లో పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. మేనేజర్‌తో పాటు ఆర్ఐ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభంజనం సృష్టించిన ఎన్టీఆర్ ఆకాంక్ష కాలేజీ

**విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల :** నేడు విడుదల అయిన నీట్ 2025 ఫలితాల నందు ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజి విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. భువన తేజ 610 మార్కులు, జితేంద్ర 543, మార్కులు, దీక్షిత్ రెడ్డి 535, ముని జాహ్నవి- 530, అఖిల 414 మార్కులతో ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఇందుకు కృషి చేసిన అధ్యాప కులను చైర్మన్ కొండారెడ్డి అభినందించారు. ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని కోరారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు తప్పనిసరి

**విశాలాంధ్ర – నందికొట్కూరు:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు తప్పనిసరి అని సీపీఐ(ఎమ్మెల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారు రావు అన్నారు. శనివారం పట్టణంలోని వినోద్ మిశ్రా భవన్‌లో సీపీఐ(ఎమ్మెల్) లిబరేషన్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజన ప్రాంతాల్లో బూటకపు ఎన్‌కౌంటర్లను చేస్తూ అమాయక ఆదివాసీ ప్రజలను లక్ష్యంగా చేసుకొని హత్యలు చేస్తున్న దుర్మార్గపు పాలన కొనసాగుతోందని ధ్వజమెత్తారు. అడవులు, సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని, ఇదే ధోరణిలో కేంద్ర సంస్థలను సైతం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం అంశాన్ని ప్రస్తావిస్తూ, దానిపై సమగ్ర విచారణ జరగాలని, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు పరిహారం అందించాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తి అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు తనిఖీ

**విశాలాంధ్ర – పెద్దకడబూరు :** మండల కేంద్రంలోని తుంగభద్ర, లక్కీ మద్యం దుకాణాలను శనివారం కోసిగి ఎక్సైజ్ శాఖ సీఐ భార్గవ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లోని మద్యం బ్రాండ్లను, స్టాకును, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల వద్ద ఉన్న సీసీ కెమెరాలను విజయవాడలోని ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే మద్యం విక్రయాలు జరగాలని సూచించారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**విశాలాంధ్ర – చాగలమర్రి :** ప్రతి రోజు యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండవచ్చని జిల్లా బీసీ సంక్షేమ అధికారి, మండల ప్రత్యేకాధికారి జగ్గయ్య తెలియజేసారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో యోగాపై అవగాహన కల్పించారు. శిక్షకులు పిఆర్ ఏఈ కొండారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు తేజస్విని, విష్ణుప్రియలు యోగాసనాలు వేయించారు. అనంతరం యోగా విశిష్టను వారు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, తాహసీల్దార్ విజయ కుమార్, ఏపిఓ ఖాసీం, ఎంసీఓ రాజ్‌కుమార్, సచివాలయ, ఉపాధి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒలింపిక్ రన్ లోగోను ఆవిష్కరించిన కేఈ ప్రభాకర్

**విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ :** ప్రపంచ ఒలంపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23న సోమవారం కర్నూలు నగరంలో ఒలంపిక్ డే రన్ నిర్వహిస్తున్నట్లు ఒలంపిక్ సంఘం చైర్మన్ కేఈ ప్రభాకర్ నిర్ణయించారు. ఈ సందర్భంగా నగరంలోని కేఈ ప్లాజా లో ఏర్పాటు చేసిన ఒలంపిక్ రన్ లోగోను శనివారం ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో క్రీడా స్ఫూర్తిని చాటేందుకు కర్నూలులో ఒలంపిక్ వరుగును నిర్వహిస్తున్నా మన్నారు. నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు క్రీడా కారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడలను ప్రోత్సహించే ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. ఈ వరుగు నగరంలోని నాలుగు ప్రాంతాల నుండి స్టేడియం వన్ టౌన్ పోలీస్ స్టేషన్, సిల్వర్ జూబ్లీ కాలేజ్, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల నుండి ర్యాలీ, రాజ్ విహార్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి మౌర్యా ఇన్ మీదుగా స్టేడియంకు చేరుకుంటారు. జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు కేఈ జగదీష్ కుమార్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, జిల్లా ఒలింపిక్ సీఈవో పి.విజయ్ కుమార్ ఒలింపిక్ ఉపాధ్యక్షులు షరీఫ్ అహ్మద్, క్రీడా సంఘాల ప్రతినిధులు రుద్రారెడ్డి, అవినాష్ శెట్టి, టైక్వాండో సతీష్ కుమార్, కబడ్డీ సుభకర్‌లు, ఆక్విటిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి శివరాజ్ పాల్గొని ఒలింపిక్ లోగోను ఆవిష్కరించారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

**విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు:** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. శనివారం రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో వైద ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఈ నెల14న ప్రపంచ రక్త దాత దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. రక్తదానం చేసిన వ్యక్తులను, ఈ నెల 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సన్మానం చేసు కుంటా మన్నారు. రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం థీమ్ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుందని, తమకు తెలియని వ్యక్తుల కోసం తమ రక్తాన్ని దానం చేసే నిస్వార్థ వ్యక్తులకు గుర్తింపుగా, ఈ సంవత్సరం రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం అనే థీమ్‌తో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.శాంతికళ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.కేజీ గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కర్నూలు డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, కమిటీ మెంబర్లు, అరుణ, మధుసూదన, ప్రభాకర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర –ఆలూరు:** పెండింగ్లో ఉన్న జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు 18 నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఆయన మాట్లాడుతూ 15 ఫైనన్స్ నిధులు కూటిమి ప్రభుత్వం ఏం చేసిందని సమాధానం చెప్పాలని ప్రశ్నించాడు. ఈ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్ నిధులు కాలరాస్తుందని మండిపడ్డాడు. ఏ గ్రామంలో చూసినా తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున, చిన్నహెూతురు హరి, మారయ్య, వీరేష్, తుమ్మల బీడు సర్పంచ్ మల్లికార్జున, వైసీపీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**విశాలాంధ్ర – నందవరం:** ప్రతి ఒక్కరూ జీవితంలో రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని టిడిపి సీనియర్ నాయకులు గురురాజ దేశాయ్ అన్నారు. శనివారం నందవరంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛందంగా మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో, దేశాయ్ అసోసియేషన్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లెల ఆల్ఫ్రెండ్ రాజు, టిడిపి నాయకులు నారాయణ రెడ్డి, కాసింవలి హాజరైయ్యారు. వారు మట్లాడుతూ ఇలాంటి సేవాకార్యక్రమాలు చెయ్యడం టిడిపికి ప్రజల్లో మంచిగౌరవాన్ని తీసుకొస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేస్తే, ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టవచ్చని, అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండటం ముఖ్యమని, ప్రాణాలను రక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. టిడిపి నాయకులు రామకృష్ణ రెడ్డి, సత్య రెడ్డి, ఐటీడీపి నాయకులు వీరేష్, మాచాపురం నాయకులు మాబుహుస్సేన్, వంకగడ్డ అబ్దుల్, సుబాన్, గని, మిన్నల్లా, కాశీం, వజీద్, సందీప్, షబ్బీర్, ఇబ్రంపురం గాలెప్ప, బండారి ప్రకాష్, కె.శివ, పోతప్ప, అజయ్, దనీల్, పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**విశాలాంధ్ర – సి.బెళగల్:** ప్రతిరోజు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మండల స్పెషల్ ఆఫీసర్ రమణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు భార్గవ్ రాయల్ పాఠశాలలో యోగేంద్ర కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, శిక్షకులతో యోగాసనాలు వేయించి అనంతరం అధికారులు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోజుకి కనీసం 45 నిమిషాల పాటు యోగా చేయటం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక, శారీరక ఉల్లాసం ఉంటుందన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ రమణారెడ్డితో పాటు ఎంపీడీవో రాణెమ్మ, తహసీల్దార్ వెంక టలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తముడు, సూపరింటెంట్ శ్రీనివా సులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జశ్వంత్ టీ, ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

**విశాలాంధ్ర – ఎమ్మిగనూరు :** పట్టణంలో స్థానిక ఎస్ఎంటి కాలనీ ఆదోని రోడ్ లక్ష్మణ్ టాకీస్ ఎదురుగా 25 వార్డ్ వైసీపీ నాయకులు వడ్డే నాగరాజు జశ్వంత్ టీ, ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ముఖ్య అతిథులుగా వైసీపీ నియోజవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టాశివ నీలకంఠ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ ఈ రెస్టారెంట్‌ను 25వ వార్డు నాయకులు వడ్డే నాగరాజు ఏర్పాటు చేసిన జశ్వంత్ టీ, ఫ్యామిలీ రెస్టారెంట్ పట్టణ ప్రజలకు రుచికరమైన ఆహారం, తీయని టీ అందించడమే లక్ష్యంగా ప్రాంగణాన్ని తీర్చిదిద్దారని తెలిపారు. స్థానికంగా మంచి స్పందన లభించాలని నూతన రెస్టారెంట్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, కార్యదర్శి గౌరవ మహబూబ్ బాషా, ఎల్ఐసి ప్రభాకర్, వెంకటాపురం రాజు, మంజునాథ్, నాగేంద్ర, తిమ్మాపురం బజారి, వీరాంజనేయులు, 25 వార్డు కార్యకర్తలు అశోక్, బాషా, అజయ్, వీరాంజి కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట మేరకు తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం జమ

**విశాలాంధ్ర – పెద్దకడబూరు :** ఎన్నికల ఇచ్చిన మాట ప్రకారం బడికి వెళ్లే ప్రతి పిల్లవాడికి తల్లికి వందనం జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతి నిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. శనివారం పెద్దకడబూరు, కల్లుకుంట గ్రామా లలో తల్లికి వందనం డబ్బులు తల్లుల ఖాతాల్లో జమవడంతో తల్లులు తమ పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టీడీపీ టౌన్ అధ్యక్షులు మల్లికార్జున, నాయకులు మీసేవ ఆంజనేయ, బొగ్గుల తిక్కన్న, బొగ్గుల నర సన్న, తలారి అంజి, ఎంజీ నరసన్న, కల్లుకుంట తాయన్న, లక్ష్మన్న, భీమరాయుడు, నాగేంద్ర, డీలర్లు ఆశీర్వాదము, ఆదాము, ఇమ్మానియేలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**విశాలాంధ్ర – గూడూరు:** యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వీఆర్వో జయ రాముడు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చనుగొండ్ల గ్రామాల్లో పంచాయతీ కార్య దర్శి సుధాకర్, వీఆర్వో జయరాముడు గ్రామ ప్రజలకు యోగపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్య దర్శి, వీఆర్వో మాట్లాడుతూ ఆధునిక జీవనశైలితో ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. గ్రామ యువతి యువకులు పాల్గొని యోగ చేపట్టారు.

## పెద్ద మర్రివీడుగా మీదుగా కర్నూలుకు బస్సు సర్వీసు నడపాలి

**విశాలాంధ్ర – ఎమ్మిగనూరు:** ఎమ్మిగనూరు వయా పెద్దమర్రివీడుగా మీదుగా కర్నూలుకు బస్సు నడపాలని పెద్దమరివీడు గ్రామస్థులు కోరారు. శనివారం ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయం నందు ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కె.మల్లయ్య తమ స్వగ్రామం పెద్దమరివీడు గ్రామస్థులతో కలసి ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మద్దిలేటిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు.